# కులపాలిక

"అన్నం యింకొంచెం పెట్టనా? పెరుగు తీసుకునిరానా? ఏమీ మాట్లాడరేమిటమ్మా. రామ! రామ! అస్తమానూ ఆలోచనేనా! అన్నం తినే కాస్సేపయినా మనస్సుకి విశ్రాంతి నివ్వరాదూ. ఏం ఆలోచనో కానీ మహాప్రభో...నిద్దట్లో కూడా ఆలోచిస్తూనే ఉంటారనుకుంటాను. అసలు మీకు నిద్ర అనేది ఉంటుందా?అని. అన్నం చూసుకోండి, మళ్ళీ కళ్ళెర్ర జేస్తారు. ఒక్క మెతుకు ఎక్కువయినా...తరువాత తినే దాన్ని నేనుండగా ఎందుకండీ అంతకోప్పడుతారూ...అంటే! అన్నానంటారు కానీ పెట్టేటప్పుడు చూసుకోక తరువాత కేక లేస్తే అదే లెండి - కళ్ళెర్రజేస్తే నాకు భయంగా ఉండదూ. వడ్డించక పోతేనేమో 'ఓసి నీ యిల్లు బంగారంగానూ, తెచ్చిపడేస్తూంటే వండిపెట్టడానికే అంత యిదవుతావేమే'... అంటారు! లేకపోతే తినే వాడికి మొహమాటం ఉండాలి కానీ వడ్డించే దానికి నీకేం మొహమాటమే' అంటారు. మొన్నటికి మొన్న బాబూరావుగారూ, గోపాలం గారూ వచ్చినప్పుడూ అలానే అన్నారు. అంతకుముందు సువర్ణాక్షి అక్కయ్యా, బావగారూ వస్తే కూడా" అంత కొసిరికొసిరి వడ్డిస్తున్నావేం...వీళ్ళేమన్నా మనయింట్లో తిష్ఠ వేసుక్కూచుంటారా?" అన్నారు. నా మనస్సు ఎంత చిక్కుపోయిందో. అక్కయ్యగారు ఏమీ అనుకొనే మనిషి కాదు కనక సరిపోయిందనుకోండి; అదే మరొకరయితే ఏమనుకుంటారు. మరోరూ మరోరూ అయితే అలా ఎందుకంటానే అంటారు. అదే అలవాటయితే అనకుండా ఉంటారా ఏమిటీ? సూర్యనారాయణశాస్త్రిలుగారూ, మాధవ రామశర్మగారూ వచ్చినప్పుడు మాత్రం ఊరుకున్నారా...అప్పుడూ అనేసారు. వాళ్లు మిమ్మల్ని బాగా యెరుగుదురు కనక సరిపోయింది కానీ...అదేమిటే పులుసులో ములక్కాడలు అలానే వదిలేసారూ! మీకెంతో యిష్టమని సౌభాగ్యలక్ష్మి పంపించింది. మీరు తినకపోతే ఆవిడ సాయకాలం వచ్చి నాబుగ్గలు నొక్కేస్తుంది. ఆ అమ్మాయి మరీనూ...అదేమిటో కాని ఖో కరిగిన వాళ్లందరూ మీకంటే యిదిగా మాట్లాడతారు. ఇందరిలోకీ నేనే అసలు మాట్లాడలేని దాన్నేమో. మాయింట్లో అందరికంటే నేనే ఎక్కువ మాట్లాడతాననుకుంటే నాకంటేనూ...ఇంకో రెండు ములక్కాడలు వేసి కొద్దిగా అన్నంపెడితే పాలోసుకు తింటారుట. అదేమిటే అప్పుడే లేచేసారూ...దొడ్లో నీళ్లు లేవు. కంచంలో చెయ్యి కడిగేసుకోండి. మధ్యాహ్నం కుళాయిలు వదలలేదు. కాస్సేపు నాకు సాయం కూచుంటారుటూ... నేను కూడా అన్నం తినేవరకూ ఇక్కడే కూర్చుంటారుట. అయ్యో నామతీ...ఈ పట్టుచీరనే చెయ్యి తుడుచుకోవటం. తువా

## ఉషశ్రీ

లదిగో దండెంమీద ఉంది. మూతి కూడా తుడిచేస్తున్నారా. అబ్బా...చాల్లెదురూ... అసలే యిదిగా ఉంటే ఇప్పుడే బుగ్గిల్లాలి కాబోలునేం. నే నింతసేపు మాట్లాడుతున్నా ఉలుకూ - పలుకూ లేదు కానీ నా బుగ్గ కావాల్సి వచ్చిందనుకుంటా.

అంతట్లోకే కోపం వచ్చేసిందేమిటి...వాకిట్లోకి నడవకండి. ఎవరో ఒహరొస్తే కాలక్షేపం మొదలెడతారు. అర్ధరాత్రి పన్నెండయినా యింక తెమలదా లోకాభిరామాయణం...ఉండండి...పడకకుర్చీ తెచ్చి దొడ్లో మల్లిపందిరి వార వేస్తాను. ఈ వేళ మన దొంతరమల్లి ఎంతనిండుగా పూసిందో. గాలి కదిలిందంటే గుప్పుమంటూన్నది. సుశీల వచ్చి ఓవందమొగ్గ కోసుకు వెళ్ళింది. వాళ్ల లక్ష్మి పొద్దుగూకుతుండగావచ్చి "అత్తయ్యగారూ... మీ మల్లిమొగ్గలేం నాజడలో ఎంత బావుంటాయో...ఎంచక్కా మీరు నాకు తలదువ్వి జడేసి మల్లిదండ పెడతారుటూ" అంది భడవ. దానికి అయిదేళ్లు నిండా రాలేదుకానీ ఎంత చకచకా మాట్లాడేస్తుందో. అది మీదగ్గరే చదువుకుంటుందిట. చాల్బాలు. అది యిప్పటికే నాలాంటి వాళ్ళను ఆడించేస్తోంది. ఇంక మీ దగ్గర చదువు మొదలెడితే చెప్పనే అక్కర్లేదు. ఒళ్లో మేష్టర్ని తినేస్తుంది.

ఇలా కుర్చీలో కూర్చోండి. నేనుకూడా అన్నం తినేసివచ్చి తాంబూలం ఇస్తానేం.. అందాకా యేదన్నా చెప్తూ కూర్చోండి... మీరు మంచిమంచి కథలు చెప్తారుట. నాకు ఒక్కటీ చెప్పరేం...మొన్న లక్ష్మితో పద్మావతిట ఆవిడవచ్చి చెప్పింది. ఆవిడ మీతో చదువుకున్నదిట కాదూ...మీరు వ్యాకరణం కూడా కథలా చెప్పేవారుట. అలాటివేమీ నాకు చెప్పరేం. అంతే... ఏమన్నా నవ్వేసి ఊరుకుంటారు. అంతేగా అందుకే మా చెల్లి 'బావనవ్వు' అంటుంది. నేనెప్పుడింటికెళ్ళినా అది అలానే అంటుంది.

'ఏమే అక్కా నువ్వు కూడా బావలా నవ్వటం నేర్చుకున్నావా?' అని ఒకటే అల్లరి చేస్తుంది. నిసింద్రీలా...ఉండండి అన్నం కంచంలో పెట్టుకుని వస్తున్నా... ఎంచక్కా వెన్నెట్లో ఎంత బావుంటుందో చిన్నప్పుడేం మేమంతా వెన్నెలకుప్పలాడుకుంటూంటే ఎంత సరదాగా ఉండేదో. ఈ కాలేజీ అమ్మాయిలికి వెన్నెలకుప్పలే తెలీవుట. మొన్నను సౌభాగ్యం తీసుకొచ్చింది ఓ అరడజనుమందిని. వాళ్లకు మాట్లాడటమన్నా రాదు. ఊరికే ఒకళ్లముఖాలొకళ్లు


### తెల్ల వెంట్రుకలుండవు

(GOVT REGD)

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము. మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది. 60 సం॥ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును, ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. జ్ఞాపకశక్తిని కంటిచూపును వృద్ధిచేయును, కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు.12-0-0, సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0, 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/- లు 3 సీసాలు రు. 18/- లు పని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును. కోరినవారికి పూచీ.

GENERAL LABORATORIES,
(P. W) P.O. Rajdhanwar (H. Bhag.).

# ★ కులపాలిక ★

చూచుకొని నవ్వటం తప్ప వాళ్ళకేమీ తెలీదు సుమండీ. అబ్బబ్బ... ఈపచ్చట్లో ఉప్పు సరి పోలేదండీ... ఎలా తిన్నారండీ... అక్క డికి తినేటప్పుడు అడిగానుకొదుటండీ... అద్భుతంగా ఉందన్నారు. అంత ఆలోచన యేమిటో. ఈపుస్తకాలు వ్రాసేవాళ్ళు మా అన్నయ్యతో మాయింటికి వచ్చేవారుకానీ యింత ఆలోచనతో ఉండేవాళ్ళని ఎరగను సుమండీ. ఆ ఉప్పుబుట్ట కాస్త ఇలా నెట్టండి. ఇదిగో మిమ్మల్నే... ఏమిటి యింతసేపూ మీరు ఆలోచిస్తూనే ఉన్నారా? నేను ఊట్టినోరుతీట వదుల్చుకున్నానా? ఎంతో శ్రద్ధగా వింటూన్నట్టు అలా చూస్తూంటే యింకా వింటున్నారనుకున్నాను. ఇంతా చేస్తే మీరేదో ఆలోచిస్తూనే ఉన్నారన్న మాట, మహాప్రభో... బ్రహ్మదేవుడి తెలివి తేటలు ఇప్పుడు అర్థమవుతున్నాయి. మా తాతయ్య చెప్పేవాడులెండి. భామతి అని ఓఅమ్మాయి ఉండేదిట. ఆ అమ్మాయికి ఓ మొగుడు—అదేలెండి ఏఅమ్మాయికయినా ఒక్క మొగుడే ఉంటాడు లెండి. ఆ భామతి మొగుడులో ముప్ఫై యేళ్లు కాపురం చేసిందట, అయినా ఆ అమ్మాయి మొగుడికి ఆ అమ్మాయెవరో తెలీలేదుట. ఊత్తినే నవ్వుతారేం? ముప్ఫై యేళ్ళూ కాపరం చేసిందా అని అడిగితే అత్తవారియింట్లో ఉందట. అంతే! మళ్ళీ చూస్తే ఆ అమ్మాయి మొగుడు అలాంటి లాంటి వాడుకాడు. సష్టుగా చదువుకున్న వాడేట మరి. ఆయిల్లాలు ముప్ఫై సంవత్స రాలూ ఆ మహానుభావుడితో ఎలా వేగిందో కానీ... ఆయన యెప్పుడూ వ్రాసుకుంటూనే కూర్చునేవాడుట. అదేం విపరీతమో కానీ, అబ్బబ్బా... చారంతా పానకంలా ఉందండీ; రామరామ... వంటంతా ఈ వేళ యిలా అయిందేమిటో... కొంచెం పచ్చడి వేస్తారా? లక్ష్మితో కబుర్లు చెప్తూ వంట యిలా తయారు చేసాను. మొన్నకానీ రమా కాంతం గారు మళ్ళీ పెళ్ళాన్ని పుట్టింటికి పంపేశారుటేం. ఎవళ్ళన్నాం ఏమన్నా అనుకుంటారని లేదేం. పాపం! ఆ అమ్మాయి ఎంతమంచిదీ. ఆ అమ్మాయి కనక వేగు తోంది ఆయనతో. మరెవరయినా మూడో క్షణంలో వదిలేసి పోతారు. లేకపోతే అలాంటి కాపురం ఎవరు చేయగలరూ. నెలకి రెండువందలు తెచ్చుకుంటూ కూడా నెలనెలా మామగార్ని వందా, యాభై పంపమంటే ఎక్కడినుంచి పంపగలరూ. కొండయినా ఒక్కోరాయీ తీసేస్తే కరిగి పోదూ. అదికాక పిల్లనిచ్చుకున్నంతలో వాళ్ళ ఆస్తిఅంతా వీళ్ళకు గుమ్మరించాలని ఉందా ఏమిటి? ఇంతా చేస్తే లింగూలింగూ మంటూ ఒక్క యిస్తోకు. వాళ్ళకు రెండు వందలు చాలటం లేదంటే అర్థం ఉందా?

అదిగో చూసారా ... ఎంత గుమ్ము మంటూన్నదో మల్లి పందిరి. గాలి కదిలితే చాలు రయ్యిన వస్తోంది కమ్మగా. మా వూళ్లో ఉండేనా పందిరంతా పుణికేసి పక్కల నిండా పోసేసేది. పద్మావతికి మల్లెపువ్వు లంటే అసహ్యంట. అదేమిటండీ, ఎవళ్ళకేనా అందమయిన వస్తువుల మీద అసహ్యం ఉంటుందా? వాసన లేకపోయినా రంగుకు మోజుపడి కనకాంబరాలు కూడా తలలో పెట్టుకుంటామే. అలాంటి దా అమ్మాయికి మల్లి మొగ్గలు కోస్తుండగా త్రాచుపాము బుసకొట్టి పగపట్టిందట. అప్పట్నుంచి వాళ్ళ యింట్లో మల్లి అంటుతీసేసారుట. వాళ్ళెవళ్లో మల్లిమొగ్గలు పెట్టుకోరుట. మాయింట్లో ఆడ విలా ఉంటుంది మల్లిపందిరి. మా తోటనిండా మొగలి డొంకలుండేవి. త్రాచుపాములు వచ్చేవికానీ ఎవర్నీ ఏమీ చెయ్యలేదు. ఎంత దుష జంతువయినా దాన్నేమీ చెయ్యక పోతే అది మనల్నీ ఏం చెయ్యదు. వెధవ తేలు మాత్రం అలాంటిది కాదు. దానికి మనిషీ, మన్నూ, మశానం అని లేదు. ఊరికే కుట్టుకు పోతూ ఉంటుంది. నిన్న కాక మొన్న మన ఎదురింటి భారతి గారింట్లో చెంబుని కుడితే చిల్లుపడి పోయిందట.

అదిగో అప్పుడే ఎవరో వచ్చినట్లున్నారు ఊరికే అలా తలుపులు బాదకపోతే ఒకటి, రెండు సార్లు పిల్చిచి వీళ్ళకిష్టం లేదని వెళ్ళి పోకూడదూ. మీరు వెడుతున్నారా... ఉండండీ... ఇంట్లో లేరని చెప్తానూ... అబ్బే మీరా నా మాట వినేది. వెళ్ళండి."

★


కలవరపడు స్త్రీలకు



"కుమారి" మాత్రలు మరువకండి. స్త్రీ ఆరోగ్యం రక్షించును. ... అత్యవసరం

వెల (సాదా) రు. 3/-

(స్పెషల్) రు. 5/-

(ఎక్స్ట్రా స్పెషల్) 8/-

పోస్టేజిప్యాకింగు ప్రత్యేకం

Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.

స్టాకిస్టు: Indo Medical supplies

No. 3 Pauliappan st, Seven wells

Madras - 1.

జీవితంలో మహోల్లాసం




కాల్గేట్

బొరేటెడ్

బేబీపౌడర్ వాడకంతో

...అందుచేతనే, విజ్ఞులైన తల్లులు తమ పిల్లల అతి సుకుమార శరీరాన్ని బాధాకరమైన చర్మవ్యాధులు సోకకుండా రక్షించడానికిగాను కాల్గేట్ బొరేటెడ్ బేబీ పౌడర్ వాడతారు. అతి మన్నికమైన శరీరాలను మృదువుగా, లాలిత్యంగా వుంచడానికి శాస్త్రీయ పద్ధతుల పై తయారుచేయబడింది. తాపమెక్కి ఎండ వేడిమికి చర్మం పెట్లకుండా కాపాడుతుంది — ...రోజంతా చల్లదనమిచ్చి, పిల్లలు సుఖంగా వుండడానికి కుపకరిస్తుంది. దాని కమ్మని వాసన మిమ్ము, మీ పిల్లలను సమ్మోహితులను చేస్తుంది.

అదాకు జెయింట్ సైజు కొనండి

